రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



శుక్రవారం | 5-6-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 693 పేజీలు: 2 వెల : రూ.2



✻ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టం ✻ కావాలని బురద జల్లుతుంటే, చూస్తూ ఊరుకోవాలా..? ✻ ప్రజలకు సుపరిపాలన అందించడమే నా లక్ష్యం ✻ ఈ రెండేళ్లలో 410 కోట్లతో అభివృద్ధి చేశా ✻ అభివృద్ధి అజెండాగా 2029 ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తా ✻ విమర్శించే వారికి ఇదే నా సవాల్ ✻ వెన్నుపోటుదారులెవరో ప్రజలకు తెలుసు ✻ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

# నేను తప్పు చేయను.. చేయనివ్వను..!

కందుకూరు, జూన్ 4 (జాతీయ వార్త): పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని... కందుకూరు నియోజకవర్గంలో జరిగిన ప్రగతిని వివరించారు. వైసీపీ నేతల విమర్శలు, ఆ పార్టీ హయాంలో చేసిన మోసాలు, జరిగిన అవినీతిపై మరోసారి విరుచుకుపడ్డారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తూ 18,558 మెజారిటీని కట్టబెట్టిన తరువాత.... వారికి ఎలా సేవ చేయాలా అనే దానిపైనే నిరంతరం ఆలోచిస్తున్నానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో 410 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కందుకూరు మున్సిపాలిటీతో సమానంగా మండలాల్లోనూ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇంతకుముందు ఏ ప్రభుత్వంలో ఇంత పెద్ద ఎత్తున పనులు జరిగాయో చెప్పాలని ఆయన ఎదురు ప్రశ్నవేశారు. అవినీతి లేకుండా సుపరిపాలన అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు. కేవలం అభివృద్ధిని నమ్ముకుని 2029 ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని, తిరిగి ఎమ్మెల్యేగా గెలిచి, ప్రజాసేవ కొనసాగిస్తానని ఎమ్మెల్యే ధైర్యంగా ప్రకటించారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారందరికీ ఇదే నా సవాల్ అని అన్నారు.తల్లికివందనం, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్లు, పెంచిన పింఛన్లు, డీఎస్సీ, అమరావతి, పోలవరం నిర్మాణాలు, పోర్టులు, ఎయిర్పోర్టులు, లక్షల కోట్ల పెట్టుబడులు, భారీ పరిశ్రమలు, మీవీజు పార్కులు, సీఎం రిలీఫ్ ఫండ్... ఇవన్నీ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలుగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. గంజాయి, గ్రావెల్, భూకబ్జాలు లాంటి ఆరోపణలపై ఎమ్మెల్యే స్పందిస్తూ... అవన్నీ కొందరు సృష్టించిన అపోహలుగా కొట్టిపడేసారు. స్వతహాగా తాను తప్పు చేసే మనిషిని కానని, తన చుట్టూ ఉన్నవారు తప్పు చేసినా ఒప్పుకోబోనని కుండబద్దలు కొట్టారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎవరైనాసరే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో జరిగిన దారుణాల పురాణం ప్రజలందరికీ తెలుసని, అప్పట్లో విచ్చలవిడిగా వ్యవహరించిన వారే... ఇప్పుడు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెన్నుపోటు రాజకీయమంటూ చంద్రబాబును వైసీపీ విమర్శించడంపై



ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది ఎవరు ? బాబాయిని చంపించింది ఎవరు ? ఒకసారి కోడికత్తి, ఇంకోసారి గులకరాయి, ఎన్నికలప్పుడు వివేకా హత్య... ఇలా ప్రతిసారి ఏదో ఒక డ్రామా తో ప్రజలను నమ్మించి మోసం చేయటం వెన్నుపోటు కాదా అని ప్రశ్నించారు. సంపూర్ణ మధ్యపాన నిషేధం, ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు, ప్రత్యేక జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, నాణ్యమైన సన్నబియ్యం సరఫరా... వీటిపై మాట తప్పింది ఎవరన్నారు. గొడ్డలిపార్టీ అక్రమాలు, వెన్నుపోటు రాజకీయాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. తమ హయాంలో జరిగిన ఘోరాలను మరిచిపోయి వైసీపీ నేతలు విడ్డూరంగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్య నిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పార్టీ నేతలు వడ్డేళ్ల రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, చుండూరి శ్రీను, ముచ్చు వేణు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
ప్రకాశం




## గంధ మహోత్సవంలో ఎమ్మెల్యే ఇంటూరి

**గుడ్లూరు, జూన్ 4 (జాతీయ వార్త):** మండలంలోని తెట్టు గ్రామంలో గురువారం సయ్యద్ సుల్తాన్ బీబీ 134వ గంధ మహోత్సవానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. కమిటీ ఆహ్వానంతో ఎమ్మెల్యే.. దర్గాను సందర్శించి గంధ లేపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంధ మహోత్సవాన్ని అందరూ కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఇంకా తాగునీటి వసతి, పార్కింగ్, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దర్గా ప్రెసిడెంట్ షేక్ సుల్తాన్ షరీఫ్, నాయకులు పెదబాబు, సుల్తాన్ బాషా, బడే సాహెబ్, జిలాని, బుజ్జి, అహ్మద్ షరీఫ్, సుల్తాన్ బాషా, మద్దసాని శ్రీను, మద్దసాని వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, తలకాయల శేషయ్య పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కందుకూరు, జూన్ 4 (జాతీయ వార్త):** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందజేసిన చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 36వ విడతలో భాగంగా 48 మందికి 25, 64,642 రూపాయల సహాయాన్ని ఇంటూరి నాగేశ్వరరావు అందించారు. ఇప్పటివరకు 35 విడతలలో 1313 మంది లబ్ధిదారులకు 10.42 కోట్ల రూపాయలు సహాయం చేయగలిగామని వెల్లడించారు. నియోజకవర్గంలో పార్టీలతో సంబంధం లేకుండా, సహాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పార్టీ నేతలు వడ్డేళ్ల రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, చుండూరి శ్రీను, ముచ్చు వేణు తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ ఈవో బదిలీ

**వలేటివారిపాలెం, జూన్ 4 (జాతీయ వార్త):** వలేటివారిపాలెం మండలం మాలకొండలోని మల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవోగా డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసులు రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఈవోగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌ను శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## ఉపాధి హామీ పనిలో మార్పులు తగదు



**ఉలవపాడు, జూన్ 4 (జాతీయ వార్త):** ఉపాధి పనిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్పులు చేయటం తగదని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పేర్కొన్నారు. ఉలవపాడు మండలం మన్నేటి కోట గ్రామంలో గంగమ్మ గుడి వద్ద జరుగుతున్న ఉపాధి పనిని పరిశీలన చేశారు. ఉపాధి కూలీలు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జీవీబీ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ సమ్మర్ అలవెన్స్‌ని కోత విధించడం సరికాదన్నారు. ఉపాధి కూలీలకు రెండుపూటలా మస్టర్ వేసే విధానాన్ని రద్దు చేయాలని,కూలీలకు ఫేస్ యాప్ ను తీసేయాలని, రోజు కూలి 700 ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో జి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పొట్టేళ్ల కృష్ణవేణి, శ్రీదేవి, నరేంద్ర కుమారి, పావని, ఫీల్డ్ అసిస్టెంట్ పున్నయ్య పాల్గొన్నారు.

### నమ్మి ఓట్లేసిన రాష్ట్ర ప్రజలకు..

# చంద్రబాబు వెన్నుపోటు

**❋ సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు కాలేదు ❋ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కందుకూరులోనే 30 యాక్ట్ అమలు ❋ అవినీతిలో మొదటి స్థానం ఇంటూరిదే ❋ బుర్రా మధుసూదన్ యాదవ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే**



**లింగసముద్రం, జూన్ 4 (జాతీయ వార్త):** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం జరిగింది. లింగసముద్రం మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మేనిఫెస్టో పత్రాలను దగ్ధం చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఏ ఒక్క పథకం పరిపూర్ణంగా అమలు చేయలేదు. బడి పిల్లల నోరు కొట్టే విధంగా 30 లక్షల మంది తల్లులకు అమ్మఒడి దూరం చేశారు.మహిళలు,నిరుద్యోగులు, రైతులను నమ్మించి దగా చేశారు.సూపర్ సిక్స్ హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చకుండా ఏదో అరకోరా పింఛన్లు ఇవ్వడం మాత్రమే జరుగుతుంది. రెండు సంవత్సరాలైనా కూడా ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేసిన పాపాన పోలేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తూ కమీషన్లను చంద్రబాబు, లోకేష్ ,పవన్ కళ్యాణ్ కలిసి దోచుకో, పంచుకో, దాచుకో అన్న మాదిరిగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలే బయటికి వచ్చి మీ ఎమ్మెల్యేలను, మీ నాయకులను చొక్కా పట్టుకొని నిలదీసే పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చే పథకాలే కాకుండా నేను ఇంకా ఎక్కువ పథకాలు ఇస్తానని నమ్మించి ప్రజలతో ఓట్లు వేయించుకొని నిండా ముంచి వేయడం జరిగింది. మా ప్రభుత్వంలో పేదవాడికి మూడు పూట్ల అన్నం పెట్టే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు అయితే కూటమి నాయకులు పేదల పొట్టగొట్టే వారుగా తయారయ్యారు అని అన్నారు. కందుకూరులో మొన్న పొగాకు రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వమని మేము నిరసన తెలియజేస్తే మా మీద కేసులు పెడతారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈరోజు కందుకూరు నియోజకవర్గం లో పోలీసులతో 30 యాక్ట్ పెట్టి నిర్బంధాన్ని ప్రయోగించి వైయస్సార్సీపి నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నించారు. మీ ఆంక్షలు దిక్కరించిన ప్రజలు రోడ్డు మీదకు వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి పోలీసులను పంపించి కేసులు పెడితే వైఎస్ఆర్సిపి నాయకులు భయపడతారు అని భ్రమ పడుతున్నట్లు ఉంది,ఎన్ని కేసులు పెట్టి వేధించిన తగ్గేదే లేదన్నారు. ప్రజలు మళ్లీ అదే విధంగా ముందుకు వస్తారు తప్పితే భయపడే పరిస్థితి లేనేలేదు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో నెంబర్ వన్ లంచగొండి అంటే ఫస్ట్ కందుకూరు ఎమ్మెల్యే ఉంటారన్నారు. ఇప్పటికీ ఇప్పుడు ఎన్నికల జరిగితే కందుకూరు ఎమ్మెల్యే మొదటిగా ఓడిపోయేది ఆయనేనని తెలుగుదేశ పార్టీ వాళ్లే చెప్తున్నారు. వైయస్సార్ సిపి నాయకులు గొంతు ఎత్తితే గొంతు నొక్కుతాను అంటే ప్రజలు మీ గొంతు నొక్కుతారు అని హెచ్చరించారు. అలాగే నీ భయాలకు మేము తగ్గం, ఈ పోలీసులకు మేము లొంగం, ప్రజలు మా అందున ఉన్నారు.ఇకనైనా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉంటే లోకల్ ఎమ్మెల్యేని వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ప్రజల తరఫున మీ నాయకుడు చంద్రబాబు గారిని ప్రశ్నించి ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా చేయాలని హెచ్చరిస్తున్నాము. నేను ఒకటే చెప్పదలుచుకున్నాను రైతులు మీద ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడం మాని ప్రజలకు మేలు చేయటం నేర్చుకోమని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నోటి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, సూరం కొండారెడ్డి, డబ్బు కొట్టు కాలేష్, మండలంలోని పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 113 గ్రామాల ఆరోగ్యమే లక్ష్యం

**❋ రాజకీయాలకు అతీతంగా రాళ్లపాడు పరిరక్షణకు అఖిలపక్షం ఏకం ❋ సురక్షిత తాగునీటి కోసం రౌండ్ టేబుల్ సమావేశం ❋ ప్రజల కోసం ఎమ్మెల్యేతో కలిసి ముందుకెళ్తాం ❋ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం**



**కందుకూరు, జూన్ 4 (జాతీయ వార్త):** రాళ్లపాడు రిజర్వాయర్ నుంచి తాగునీరు పొందుతున్న 113 గ్రామాల ప్రజల ఆరోగ్యం దృష్ట్యా రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, రైతు సంఘాలు ఒకే వేదికపైకి వచ్చాయి. రాళ్లపాడు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కందుకూరులో గురువారం నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం ప్రజల తాగునీటి సమస్యలపై చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ, "మా లక్ష్యం ఎవరికైనా వ్యతిరేకంగా పోరాటం చేయడం కాదు. మమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం, వారికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రధాన ఉద్దేశ్యం" అని స్పష్టం చేశారు. రాళ్లపాడు ప్రాజెక్టు ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, దాదాపు 113 గ్రామాలకు జీవనాధారంగా ఉన్న ఈ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం కలుషిత నీరు సరఫరా అవుతుండటం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు, స్టాప్లర్ గేట్ల నిర్మాణం, సిబ్బంది కొరత భర్తీ వంటి అంశాలను ప్రభుత్వం అత్యవసరంగా చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి రాళ్లపాడు ప్రాజెక్టును పునరుద్ధరించాలని, గ్రామాలకు నాణ్యమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రయోజనాల కోసం స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే ముందుకు సాగేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

### ప్రభుత్వ దృష్టికి సమస్య తీసుకెళ్తాం..

బీజేపీబీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షంగా ఈ సమస్యను ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. జల జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా అవసరమైన నిధులు సమీకరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

### రైతులు, ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని

సీపీఐ సీనియర్ నాయకుడు ఉప్పుటూరి మాధవరావు మాట్లాడుతూ, రైతులు మరియు గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. అఖిలపక్ష సమావేశం తీసుకునే నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు నేతి మహేశ్వరరావు, కందుకూరు అభివృద్ధి మండలి ఉపాధ్యక్షుడు పాలేటి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టు మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

### రాజకీయాలకు అతీతంగా సహకారం..

వైసీపీ నాయకుడు రఫీ మాట్లాడుతూ, 113 గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. ఈ విషయంలో రాజకీయాలు చేయబోమని, ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి ప్రతిపక్షంగా పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.కలుషిత నీటితో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలోరైతు సంఘ నాయకులు దామ కృష్ణయ్య, సుభాని మాట్లాడుతూ కలుషిత నీటి కారణంగా గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి తక్షణమే స్వచ్ఛమైన తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు.

### అవసరమైతే ఉద్యమం తప్పదు..

సమావేశానికి అధ్యక్షత వహించిన రాళ్లపాడు పరిరక్షణ కమిటీ నాయకుడు కాకుమాని మాధవరావు మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించకపోతే రైతులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలను సమీకరించి భారీ ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో రాజీ పడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాళ్లపాడు పరిరక్షణ కమిటీ సభ్యులు నంబూరి సుధాకర్‌రావు, షేక్ జిలాని, తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లు ప్రసాద్, గొంది మహీధర్ నాయుడు, అల్లం మధు, కొరివి శివాజీ, తానికొండ దిలీప్, రైతు సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజకీయ భేదాలను పక్కనబెట్టి 113 గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అన్ని వర్గాలు ఒకే వేదికపైకి రావడం ఈ సమావేశం ప్రత్యేకతగా నిలిచింది.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546